అలా చెప్పకూడదు. ఎలాగైనా సువార్త ప్రకటించవలెను అని ఒక పేరుమోసిన సువార్తికుడన్నారు. **వివరణ:** మన భారతదేశములో ఎట్టి పరిస్థితులలోను, టి.వి., రేడియో ప్రసంగములు వ్యర్థము. ఎందుకంటే ప్రత్యేకముగా భారతదేశపు క్రీస్తు సంఘములు ఎక్కువగా విదేశీ సంఘములపైనే ఆధారపడి ఉన్నవి గాబట్టి టి.వి. ప్రసంగములని, రేడియో ప్రసంగములని, ధనమును వ్యర్థముగా ఖర్చు పెట్టకుండ సువార్త ప్రకటించువారికి సహాయపడి సువార్త ప్రకటింపజేయుట క్షేమకరము.

విదేశాల ధనము ద్వారా ఈ పనిచేయుచున్నవారు నేను చెప్పిన ఈ మాటల విషయములో చాలా తప్పుపట్టారు. ఈ విషయములో ఒక సంగతి: మన దేశములో 30 నిముషముల టి.వి. ప్రసంగమునకు సుమారు 20వేలకు పైగా ఖర్చవుతాయని తెలిసింది. 30 రోజుల్లో రోజుకు 30 నిముషలకు ఖర్చు: ఆరు లక్షలరూపాయలు. కనీసం ఒక సువారికునికి నెలకు 10 వేల రూపాయలు యిస్తే 60 మందితో సువార్త ప్రకటింపజేయవచ్చును. 10 వేలు తీసికొనే సువార్తికుడు ఖచ్చితముగా పనిచేస్తాడు. సంవత్సరముల తరబడి చేయుచున్నవారు ఎన్ని కోట్లు ఖర్చు పెట్టి ఉంటారో మనకు అర్ధకాగలదు. అయినను వారి ప్రక్కనున్నవారికి సువార్త వెళ్ళలేదు. సువార్తకు లోబడరు, ఈ విషయాలు చదివి యిలా చేసేవారు మారతారని నేను చెప్పడంలేదు. ఎందుకంటే ఈ పరిచర్యల కొరకు సహాయం చేసేవారికి, ఈ పరిచర్యలు చేస్తున్న వారికి క్రీస్తు సంఘము అర్ధంగాలేదు.

– యిత్యాది పై సంగతులను గత సంచికలలో తెలియజేయుట జరిగినది. వాస్తవమునకు అన్ని సంగతులకు చాలా అభ్యంతరాలొచ్చాయి. ఈ పత్రిక చదివి మీరు అందరు మారతారని నేను తలంచడం లేదుగాని, కనీసం ఏ కొద్దిమందైనా సంగతులు గ్రహిస్తారని నా నమ్మిక.

**క్రీస్తు సంఘములలో నాయకులుగా ఎదుగుచున్నవారిని, ఎదిగినవారిని (డైరక్టర్లు, తర్జుమా దారులు, ధనవంతులను ఎవరినీ ఏమీ అనడం లేదు, నేను ఏదో చెప్తే మీరు మారతారని నేను భావించడం లేదు. ప్రస్తుతము ఉన్న వ్యవస్థ మారాలి. గత 1960 నుండి మన వ్యవస్థ తప్పు మార్గములో అభివృద్ధి చెందినది. తరువాత తరాలైనా దేవుని సంకల్పమును 'గూర్చి' తెలిసినవారుగా మాత్రమే కాకుండ, దేవుని సంకల్పములో జీవించే ప్రజలుగా సంఘములు ఉండవలెనని** మా ప్రయాసలు.

**10 సంవత్సరములనుండి ప్రచురింపబడుచున్న ఈ పత్రిక కాపీలను ఈ దిగువనున్న వెబ్‌సైట్‌నుండి కూడా మీరు చదువవచ్చును.**

http://www.churchofchristedara.wordpress.com

**From:** క్రీస్తు సంఘము, ఈదర-పోస్టు,
ఆగిరిపల్లి మండలము, కృష్ణా జిల్లా,
ఆంధ్రప్రదేశ్ - 521 211.
ఫోన్ : 9492525650, 9652164956

**BOOK-POST**

**To:**


.................................................................

.................................................................

.................................................................

.................................................................





యేసుక్రీస్తు కేంద్రముగా...మనము కలసి ప్రయాణించుదము

Pointing to Jesus... traveling together

# 10/3

# దేవుని సంకల్పము

ప్రపంచము కొరకు –దేవుని గ్రంథము తెలియజేసిన దేవుని సంకల్పము

**THE WILL OF GOD**

**It doesn't matter what You say, or I say, or They say**

**IT MATTERS WHAT THE BIBLE SAYS!**

**సంపుటి: 10, సంచిక: 3. జులై –సెప్టెంబరు 2015.**

Volume:10, No:3, July - September 2015

**దేవుని రాజ్య పౌరులు/ క్రీస్తు యొక్క సంఘము**

**అనగా క్రైస్తవులు మరియు మత ప్రజలు తప్పని సరిగ చదువవలసిన పత్రిక**

*" మెట్టుకు సహోదరులారా, యే యోగ్యతయైనను మెప్పైనను ఉండినయెడల,*
*ఏవి సత్యమైనవో, ఏవి మాన్యమైనవో, ఏవి న్యాయమైనవో, ఏవి పవిత్రమైనవో,*
*ఏవి రమ్యమైనవో, ఏవి ఖ్యాతిగలవో, వాటిమీద ధ్యానముంచుకొనుడి" ఫిలిప్పీ. 4:8; Phi. 4:8*

ఈ సంచికలో: **1.** మనము బహుగా దీవింపబడినవారము. (తర్జుమా)
**2.** బొమ్మలను పెట్టుకొనుట – యేసు, సిలువ, పావురము....
**3.** మత ప్రజలకు పాఠము– ప్రపంచములో పుట్టు క్రైస్తవులెవరు లేరు!
**4.** ప్రపంచములో ఆశీర్వదింపబడిన ప్రజల కొరకైన ఒకే ఒక ఆరాధన
**5.** ప్రమాదములో పడిన సువార్త – క్రైస్తవుడేమి చేయుచున్నాడు?
**6.** సంఘ క్షేమాభివృద్ధి – పరిచర్యలు: **3.** ప్రభువైన యేసు 'వద్దు' అని చెప్పిన వాక్యభాగములను సంఘము మరల ఆలోచించవలెను. **7.** కామెంట్స్ – వివరణ

ప్రియ సహోదరులారా, మీ స్థానిక సంఘముల కొరకు
" **2016** సం॥ క్రైస్తవ కాలెండర్లు" మరియు వాక్యానుసారమైన " ఆత్మ సంబంధమైన పాటల పుస్తకములు" కావలసినవారు మమ్ములను సంప్రదించగలరు.

***We request you that if you can not read the Telugu you can make it translate into your language and read it. It may be helpfull to you.***

## మనము బహుగా దీవింపబడినవారము

1. నీవు ఒకవేళ బైబిలు కలిగియున్నట్లయితే, నీవు బహుగా దీవింపబడినవాడవు. ప్రపంచములో మూడొంతుల మందికి బైబిలు పొందే అవకాశము లేదు.
2. ఈ ఉదయకాలములో నీవు ఏ జబ్బులేకుండ ఆరోగ్యముగా నిద్రలేచినట్లయితే, ఈ వారములో జీవించిలేని కోట్లమందికంటే, నీవు బహుగా దీవింపబడినవాడవు.
3. నీవు ఎప్పుడూ యుద్ధ అపాయముగాని, జైలులో ఒంటరిగా గడపడంగాని, హింసతో ఇబ్బందిపడడంగాని, ఆకలిబాధతో ఉండడంగాని అనుభవించకపోయినట్లయితే, నీవు బహుగా దీవింపబడినవాడవు.
4. బాధింపులు, బంధింపబడటాలు, హింసింపబడుట లేక చంపబడుటలు లేకుండ ఆరాధనలకు హాజరవుతున్నట్లయితే, ప్రపంచములో 300 కోట్ల ప్రజలకంటే నీవు బహుగా దీవింపబడినవాడవు.
5. నీవు ధరించుటకు వస్త్రములు, నీ తల దాచుకొనుటకు మరియు నిద్రించుటకు ఒక ఇల్లు ఉన్నట్లయితే, నీవు ఈ లోకములో 75 శాతం ప్రజలకంటే ధనవంతుడవు. నీవు బహుగా దీవింపబడినవాడవు.
6. నీ బ్యాంకులో, పర్సులో ధనము ఉండి, వేరొక స్థలములో విందారగించుటకు స్తోమత ఉన్నట్లయితే, నీవు 8 శాతం లోక ధనవంతులలో ఒకడివి. నీవు బహుగా దీవింపబడినవాడవు.
7. నీ తలిదండ్రులు వివాహబంధములో యింకా జీవించియున్నట్లయితే (యు.యస్.ఎ.లో ఈ అవకాశము చాలామందికి లేదు), నీవు ధన్యుడవు. నీవు బహుగా దీవింపబడినవాడవు.
8. నీవు నవ్వు ముఖముతో నీ తల ఎత్తుకొని నిలబడినట్లయితే, నీవు నిజముగా కృతజ్ఞుడవై యుండవలెను (చాలామంది అలా లేరు), నీవు బహుగా దీవింపబడినవాడవు.
9. నీవు ఎవరిచేయి అయినా పట్టుకొని వారిని హత్తుకొనుట, భుజముమీద చేయివేసి తట్టుట చేయగలిగినట్లయితే, నీవు బహుగా దీవింపబడినవాడవు.
10. నీవు నిన్న, ఈరోజు ప్రార్థించినట్లయితే, నీవు బహుగా దీవింపబడినవాడవు. ఎందుకంటే దేవుడు నీ ప్రార్థన విని జవాబిస్తాడని ఆయనను నమ్మినందుకు.
11. నీవు యేసుక్రీస్తు దేవుని కుమారుడని నమ్మి, ఆయన రక్షణ మార్గమును ఎరిగియున్నట్లయితే, లోకములోని చిన్నగుంపులో నీవు ఒకడవు. నీవు బహుగా దీవింపబడినవాడవు.
12. నీవు ఈ సందేశమును చదువగలిగినట్లయితే, లోకములో ఏమీ చదువలేని 20 వేలమందికంటే నీవు బహుగా దీవింపబడినవాడవు. – మోరిస్ హాల్.

## క్రైస్తవులు – యేసు, సిలువ, పావురము.... యిలా బొమ్మలను పెట్టుకొనుట న్యాయమా?

**బైబిల్‌లో రెండు రకముల ప్రజలు మనకు కనబడతారు. 1. దేవుని వాక్యమును అనుసరించిన వారు, 2. దేవుని వాక్యమును విడచిపెట్టినవారు.** దేవుని వాక్యమును అనుసరించువారు అన్ని కాలాల్లో దేవుని వాక్యము ఏదైతే చెప్పిందో దానిని మాత్రమే చేయుటకు యిష్టపడి చేసినవారు. అయితే కొందరు దేవుని ప్రజలుగా పిలువబడుతు దేవుని మాటలను పెడచెవిని పెట్టినవారు కలరు.

ప్రస్తుతము మతములో చాలా విపరీతాలున్నాయి, వాటిని ప్రక్కనపెట్టి, ప్రభువు సంఘములలోని ప్రజలు వీటివిషయమై ఆలోచించవలసినదని కోరుచున్నాను.

1 యోహాను 5:21 “చిన్న పిల్లలారా, విగ్రహముల జోలికి పోకుండ జాగ్రత్తగా ఉండుడి.”

విగ్రహము అంటే అది మట్టితో చేయబడినా, కర్రతో, చెక్కతో చేయబడినా, బంగారముతో చేయబడినా అది విగ్రహమే. అధునాతన కాలములో గోడలమీద, కార్లమీద, బైక్‌ల మీద యింకెక్కడైననూ పేయింటింగ్‌తో బొమ్మ రూపములో గీసినా, పేపర్‌మీద ప్రింట్ చేసికొని అంటించినా అది విగ్రహమే.



## కామెంట్స్ – వివరణలు

గత పత్రికలలో ప్రచురింపబడిన అంశములపై కొన్ని కామెంట్స్ వచ్చాయి. వాటికి వివరణ యిచ్చు కుంటు వెళ్ళడం వీలుపడదు ఎందుకంటే అంశమును జాగ్రత్తగా చదివితే తప్పకుండ కామెంట్స్‌తో పనిలేదు, వివరణతో పనిలేదు. అయినను రెండు విషయాలకు మీకు వివరణ యివ్వదలచాను.

నేటి కాలమునకు క్రైస్తవులలో దేవుని సేవ చేయుచు, ఆర్థికపరమైన అభివృద్ధిని సాధించిన వారు ఒక రకముగా బైబిల్ అంశములను బోధించుచున్నారు, దేవుని పరిచర్యలో ఆత్మల రక్షణను సాధించుచున్నవారు మరొక రకముగా బైబిల్ అంశములను వ్యాఖ్యానించుదురు. ఏదీ సాధించుట వీలుపడనివారు లేక చేయలేనివారు ఇంకొక రకముగా వ్యాఖ్యానించడం జరుగుతుంది. వారు సాధించ వలెనను కొనినదానిని బట్టి వారికి అనువుగా ఉండు విధముగా బోధించుట సర్వసామాన్యమై యున్నది. అయితే మనము నిష్పక్షపాత ధోరణితో సంగతులను సమీక్షించగలిగితేనే దేవుని సంకల్పము నొద్దకు చేరుకోగలము, లేనియెడల ఎంత సాధించినను (ధనమైనా, ఆత్మలైనా) నిష్ప్రయోజనము కాగలదు.

కాబట్టి బైబిల్ నొద్దకు వచ్చిన మనము సత్యము మాటలాడుటకు అలవాటు పడాలి, నిజము మాటలాడడానికి కాదు. చాలా సందర్భములలో నిజము వేరు, సత్యము వేరు. ఎందుకంటే కొంతమందికి, కొన్ని ప్రాంతములలో నిజమైన సంగతులు మరికొంతమందికి నిజము కాకపో వచ్చును. అయితే సత్యము అనునది ఏ ప్రాంతమువారికైనను సత్యమే. ఒక్కరికైనా అదే సత్యము వందమందికైనా లక్ష మందికైనా అదే సత్యము. ఉదా: సంఘములో ప్రవేశించుట అను షరతులు ఒక్కడికైనా, ప్రపంచమంతటికైనా ఒకే రకముగా పాటించవలెను. సత్యము అనునది ఒక్క వ్యక్తి దగ్గర ఆలోచించేటప్పుడు రైటు (ఒప్పు)గాను వందమంది దగ్గర ఆలోచించేటప్పుడు రాంగ్ (తప్పు) గాను ఉండదు.

**1. వాక్యానుసారమైన సువార్తికుల సహవాస కూటములు ఎలా ఉంటాయి?**

జరుగవలసిన రీతిలో జరుగుట లేదనవచ్చును గానీ అసలు ‘సువార్తికుల సహవాస కూటములు’ అనవసరం అని చెప్పడం మంచిది కాదు. పోనీ ఎలా జరిగిస్తే మంచిదో చెప్పడం మంచిది అని కొందరు సోదరులు సలహా చెప్తు కీర్తన 133 అధ్యాయము చెప్పారు.

**వివరణ:** యివి విదేశీ ప్రభువుసంఘముల మధ్య ఉన్నవో లేవో మీకే తెలియాలి. ఏ దేశములో ఉన్నా అవి పరిశుద్ధాత్మ ప్రవేశపెట్టినవి కాదు. మొదటి శతాబ్దములో సుమారు 70 సంవత్సరముల రాజ్య విస్తరణ పనిలో యివి ఎక్కడా జరిగిన దాఖలాలు లేవు. నేడు కేవలం నాయకులనబడినవారు సృష్టించినవి. క్రీస్తు శరీరము క్షేమాభివృద్ధినొందుటకు సంఘములో సువార్తికులు ఉండాలని చెప్పబడినది గాని, సువార్తికుల సహవాస కూటములు జరుపబడాలి అని చెప్పబడలేదు. (ఎఫెసీ. 4:1–14) కీర్తన 133 ననుసరించి సహోదరులంటే సువార్తికులు మాత్రమే గాదు సంఘములో నున్నవారందరు సహోదరులు అని మీకు చెప్పనవసరం లేదనుకుంటున్నాను.

**3 రకాల సువార్తికుల సహవాస కూడికలైనా, 7 రకాల సహవాస కూడికలైనా ఒకవేళ మనము జరిగించుకొవాలి అనుకుంటే:** 1. సంఘము వాక్యానుసారమైన పెద్దలను కలిగియుండి, వారి ఆధ్వర్యములో సువార్తికులకు ఏదైనా చెప్పాలనుకుంటే, సువార్తికులను సమావేశపరచి, తాము చెప్పాలనుకున్న సమాచారమును తమ స్థానికసంఘమునుండియే చెప్పించి, హాజరైన సువార్తికులందరికి ప్రయాణఖర్చులు యిచ్చి, వారికి మంచి ఆతిథ్యమిచ్చి పంపుట యోగ్యమైన సంగతి. అది న్యాయమైన సంగతి. ఒకవేళ పెద్దలు లేకపోతే సువార్తికుడు, సంఘము ఆలోచనచేసికొని సువార్తికులను సమావేశ పరచి, తాము చెప్పాలనుకున్న సమాచారమును తమ స్థానిక సంఘము నుండియే చెప్పించి, హాజరైన సువార్తికులందరికి ప్రయాణఖర్చులు యిచ్చి, వారికి మంచి ఆతిథ్యమిచ్చి పంపుట యోగ్యమైనసంగతి. అది న్యాయమైన సంగతి.(మరల చదవండి) అలా ఎక్కడైనా ఎప్పుడైనా జరుగుట మీరు చూశారా?సంఘక్షేమాభివృద్ధికొరకు జ్ఞానయుక్తమైన సంగతులనే నేర్చుకొనుట జరుగవలెను.

**రెండవ సంగతి:** టి.వి. ప్రసంగములు, రేడియో ప్రసంగములు చేయరాదని వినోదరావు చెప్పుట తప్పు.

*2 తిమోతి 4:3 "ఎందుకనగా జనులు హితబోధను (ఆరోగ్యకరమైన బోధను) సహింపక దురద చెవులు గలవారై తమ స్వకీయ దురాశలకు అనుకూలమైన బోధకులను తమకొరకు పోగుచేసికొని, సత్యమునకు చెవి నియ్యక కల్పనాకథలవైపునకు తిరుగుకాలము వచ్చును."*

ఈ రెండు వాక్యభాగములలో, 1. మందను కనికరింపని క్రూరమైన తోడేళ్ళవంటి స్వభావము గల బోధకులు. 2. దురదచెవులుగల జనులే తమకు అనుకూలమైన బోధకులను పోగుచేసికొనుట ఉన్నవి. దీనిని బట్టి ఒకవైపు బోధించే బోధకులు, బోధవిను ప్రజలు రెండు రకాల గుంపులు కూడా దేవుని వాక్యమునుండి తొలగిపోయారు. ఈ క్రమములో మనుష్యులను రక్షించు సువార్తను, ప్రజలను భక్షించే భిన్నమైన సువార్తగా చేసేశారు. కాబట్టి నేటి కాలపు ప్రజలు అగమ్యగోచరముగా ఉన్నారని చెప్పవచ్చును.

**8. క్రైస్తవుడేమి చేయవలెను?:** పరమందున్న దేవుడు సంఘక్షేమాభివృద్ధి కొరకు మరియు సువార్త ప్రకటన కొరకు సువార్తికులను నియమించాడు (మార్కు 16:15, 16, ఎఫెసీ. 4:13)అని, సువార్త పని అనే పరిధిలోకి వచ్చిన ప్రతివారు ఆలోచించాలి. "అయితే నీవు అన్ని విషయములలో మితముగా ఉండుము, శ్రమ పడుము, సువార్తికుని పని చేయుము, నీ పరిచర్యను సంపూర్ణముగా జరిగించుము" 2 తిమోతి 4:5. ప్రభువు సంఘములోని జనులు సువార్త పని చేస్తానని నిర్ణయించుకొని అందుకు అప్పగింపబడినవారు "సువార్తను పని"గా చేయవలెను. మరి సువార్తను పనిగా చేస్తున్న వారెందరున్నారు?

ప్రస్తుతకాలమునకు సువార్తికులుగా కనబడుచున్నవారు జీవించుటకు అవసరమైన జీవన పోరాటములలో తలమునకలై పోరాటం సాగిస్తున్నారు, కొందరు ఉద్యోగములు సంపాదించుటకు ప్రయాసపడి, ఉద్యోగము చేసికొంటు నామమాత్రముగా సువార్త పని చేస్తున్నామని చెప్పుకొంటున్నారు, కొందరు ఎంతోకొంత ఆస్తిపాస్తులున్నను సువార్త పని చేయాలనే ఆలోచనలేకుండ ఏదోఒక పని చేసు కొంటు కాలం గడిపేస్తున్నారు. కొందరు ఏదోఒక జాబ్ వర్కు చేసికొంటు సువార్త పని చేస్తున్నా మంటున్నారు, దీనిని బట్టి వారు పరమందున్న తమ తండ్రి తమను పోషించలేని అసమర్థుడని భావించి, తమ పని తాము చేసికొంటు దేవుని పని చేస్తున్నామని చెప్పుకుంటున్నారు. పరలోకమునకు ప్రజలను సిద్ధపరచే సువార్తికుని జాబ్ వర్క్ ప్రపంచములో ఉన్న గొప్ప జాబ్లన్నింటి కంటే కూడా గొప్ప జాబ్ అనే సంగతి నేటి సువార్తికుడు గుర్తించవలసి ఉన్నది. ఒక మహాగొప్ప ధనవంతుడైన దేవుని యొద్ద మనము సువార్తను పనిగా చేయడానికి కుదిరినాము.

కాబట్టి కనీసం నేడు ప్రభువు సంఘములలో సువార్తికులుగా ఉన్నవారు బాధ్యతాయుతముగా సువార్తను పనిగా భావించి చేయగలిగిననాడు తప్పకుండ సువార్త పక్షముగా సంఘము కొరకు విజయాలు సాధించవచ్చును.

**9. ఏది సువార్త కాదు?:** భూలోకములో జీవించుటకు సంబధించిన ఏ పనీ కూడా సువార్త పనికాదు. నేడు ప్రకటింపబడుచున్నట్లు, మానవ శరీరముల కొరకైన అద్భుతవార్తలు, స్వస్థతా వార్తలు సువార్తకు సంబంధించినవి కావు. లోకపరమైన అపారమైన జ్ఞానము, ఆస్తి ఐశ్వర్యములు, ధనధాన్యములు సంపాదించుట కొరకైన పనులు సువార్తకు సంబంధించినవి కావు.

**ముగింపు:** ప్రియమైన తోటి సువార్తికులు సంగతులను గ్రహించి సువార్తను పనిగా భావించి చేయ వలసినదిగా మరొకసారి జ్ఞాపకము చేయుచున్నాను. ×××××××××



కాబట్టి క్రైస్తవులు విగ్రహముల జోలికిపోకూడదనే హెచ్చరిక నేటికి వినబడుతూనే ఉన్నది. అయితే చాలామంది పట్టించుకోవడం లేదు.

**1. యేసుక్రీస్తు రూపము:** యేసుక్రీస్తు ఆరోహణమైన తరువాత మొదటి శతాబ్ధములో ఉన్న సంఘము యేసుక్రీస్తు రూపమునకు సంబంధించి ఏ రూపము వారు చేసికొన్నట్లు గాని, వాటిని తమ గృహములలో ఉంచుకొన్నట్లు గాని ఏ పత్రికలోను వ్రాయబడలేదు. నేడు ఆ యా దేశాల ప్రజలు తమ సంస్కృతికి తగ్గట్లుగా యేసు రూపమును ఊహించి తయారుచేసికోవడం జరుగుతున్నది.




**2. యేసు సిలువ రూపము:** యేసు ఎలా సిలువ వేయబడ్డాడు అనుటకు రెండు రకాల అభిప్రాయములు ప్రపంచములో ఉన్నవి. ఒకటి రెండు పెద్దదుంగలను అడ్డముగా కట్టి దానిని మోయించి, దానికి మేకులతో కొట్టారు, రెండవది ఒకే పెద్ద దుంగకు ఆయనను మేకులతో కొట్టారు.

ఈ రెండిటిలో ఏది వాస్తవమో నాకు తెలియదుగాని, అనేకులు మొదటిది నమ్ముచున్నారు. రోమా ప్రభుత్వము దోషులకు విధించే రకరకాల శిక్షలలో సిలువకు వ్రేలాడదీయుట ఒకటి. పౌలు "మేము సిలువవేయ బడిన క్రీస్తును ప్రకటించుచున్నాము" అని వ్రాశాడు తప్ప సిలువ రూపములో బొమ్మను తయారుచేసికొని దానిని ధరించినట్లు చెప్పలేదు. నేటికి అనేకులు సిలువ రూపమును ఎక్కడపడితే అక్కడ వేల, లక్షల రూపాయల ఖర్చుతో స్మారక చిహ్నములుగా చేసి పెట్టుకొంటున్నారు. క్రీస్తు సంఘ సమావేశ బిల్డింగులపైన కట్టడ రూపములో, పెయింటింగ్ల రూపములో లక్షలు ఖర్చుపెడుతున్నారంటే వీరికి సిలువ ఒక విగ్రహము (బొమ్మ) అని అర్థంగాలేదా? ఈ మధ్య ఒక చర్చిబిల్డింగ్ దగ్గర సుమారు 50, 60 అడుగుల ఎత్తైన సిలువ రూపమును చూశాను.

**3. పావురము:** పరిశుద్ధాత్మకు సాదృశ్యముగా ఉన్నాడని నేటికీ చాలామంది ఆ రూపములో ఉన్న బొమ్మలను పెట్టుకుంటున్నారు. యిలా ప్రభువు సంఘములలోని ప్రజలు కూడా చాలామందికి సంగతులు స్పష్టముగా తెలియలేదు. కొంతమందికి తెలిసినా పట్టించుకొనడంలేదు.

యెహోవా దేవుడు ఆత్మస్వరూపి, ఏ కాలములోను శరీరమును ధరించలేదు, ధరించడు కూడా. యేసుక్రీస్తు ఆత్మ స్వరూపి, కేవలము మానవవిమోచన కొరకు 33న్నర సంవత్సరములు మాత్రమే శరీరమును ధరించెను, తరువాత ఆయన మరల తన పూర్వస్థితియైన ఆత్మ స్వరూపిగానే ఉన్నాడు. ఆయన శరీరమును ధరించినది నరులు ఆయన రూపమును పెట్టుకొని పూజించుటకు కాదు, ఆయన ఏమి చెప్పాడో మనము అది చేయుటకు ఆయన నరరూపమును ధరించాడు. పరిశుద్ధాత్మ కూడా ఆత్మ స్వరూపిగానే ఉన్నాడు. కేవలము యేసు బాప్తిస్మము పొందేటప్పుడు, శిష్యులు పరిశుద్ధాత్మ బాప్తిస్మము పొందేటప్పుడు మాత్రమే ఆయన అలా వేరువేరుగా కనిపించాడు. నరుల నేత్రములకు కేవలము అలా కనిపించాడంతే. ఆయన రూపము ఆత్మ స్వరూపము.

పాతనిబంధన ప్రజలు కూడా ఏ రూపమును చేసికొనకూడదని, సాగిలపడకూడదని హెచ్చరింప బడిరి. అలాగే క్రొత్త నిబంధన ప్రజలకు కూడా చెప్పబడినది. మరి మధ్యలో రూపములు చేసికొని ఆనందించే ప్రజలు క్రైస్తవులా? అన్యులా? మీరే ఆలోచించండి.

×××××××××××××××××

## మత ప్రజలకు పాఠము: "మిత్రుడా, మతము చేతిలో మోసపోకు మేలుకో!" ప్రపంచములో పుట్టు క్రైస్తవులెవరు లేరు!

– కె. కల్వరినాథ్ (ఈదర) 9652164956

సువార్త పనిలో భాగముగా ఈ మధ్యకాలములో కొందరిని సందర్శిస్తుండగా చాలామంది నోట ఈ మాటలు వినబడుతున్నాయి. వాస్తవమునకు అనేక సంవత్సరములనుండి అనేకమంది ఈ విధముగా చెప్పుకుంటు తృప్తి చెందుతున్నారని వీరి మాటలవలన తెలియవచ్చినది. యిందులో చదువు కొన్నవారు, చదువులేని వారు అనే బేధము లేదు. ఈ పరిస్తితి ఎందుకు వచ్చినదంటె, మనము పుట్టక ముందునుండి, క్రైస్తవ మతములను ఏర్పాటు చేసికొనినవారు దేవుని, దేవుని వాక్యమైన బైబిలును చాలా తేలిక చేసినారు. దేవునిగూర్చి, ఆయన సంకల్పమునుగూర్చి ఏమి తెలియకపోయినను; మాకు ఏదో తెలుసన్న భ్రమలోఉండి నరకమువైపు అడుగులు వేస్తున్నారు. అటువంటివారిలో ఒకరిద్దరిని పరిచయం చేస్తాను.

1. మాకు తెలిసిన ఒకతను చక్కగా చదువుకొని, ప్రభుత్వ ఉద్యోగము చేసి రిటైర్ అయ్యారు. ఆయన భార్య కూడా మంచి ఉద్యోగం చేస్తున్నారు. ఆయన తన మాటలలో ఈవిధంగా అన్నారు, "మేము పుట్టు క్రైస్తవులము అయినందుకు, మాకు చిన్నప్పటినుండి బైబిల్ తెలుసు, మేము ఎప్పుడు ఎవరికి అన్యాయం చేయలేదు, చేయగలిగినంత మంచే చేశాము, నా జాబ్ సర్వీస్‌లో సమాజానికి చాలా సేవచేశాను." (మేము మా పాఠవాలను వదిలిన 30 సంవత్సరముల తరువాత మా టీచర్స్‌ని సన్మానించే సమయములో ఒక టీచరు ఇలా అన్నారు " మేము మీకు ఏమి చేశామని మాకీ సన్మానము. మేము జీవించడానికి ఉద్యోగము సంపాదించుకున్నాము, మాకు జీతం ఇచ్చారు, మీకు పాఠాలు చెప్పాము. మాకొరకు మా కిచ్చిన పనికి న్యాయము చేకూర్చాము." (దీనిని బట్టి మనకు అర్థం గావలసినదేమంటె, ఉద్యోగాలు చేసేవారెవరు సమాజానికి సేవచేయడం లేదు, తమ బ్రతుకుదెరువు కొరకు చేస్తున్నారు. ఆ పనిని బాధ్యతగా చేయాలి. అది కొంతవరకు సేవైతే అవవచ్చును).

2. మరొక టీచర్ "మీరు ఎప్పుడైనా వచ్చి కాసేపు కూర్చొని ఏదైనా చెప్పండి, వింటాను, కానీ దేవుని గూర్చి నేను వినేది ఏదీలేదు. నేను సండేస్కూల్ వయస్సు నుండి బైబిల్ వింటున్నాను. నాకంతా తెలుసును. ఎన్నో వందలమంది ఉపాధ్యాయులకు కూడా (జాబ్‌కి సబంధించి) స్టడీనోద్సు యిస్తుంటాను. (అలాంటివాడ్ని మీరేదో దేవుని గూర్చి చెబితే వినే స్థాయిలో నేను లేను అన్నట్లుగా ఆయన మాటలు కనబడ్డాయి).

3. మరొక చదువులేని వ్యక్తి "మా అమ్మా నాన్న యిదే చర్చికి వెళ్ళారు, నేను నాకుటుంబము యిదే చర్చికి వెళ్తున్నాము. మేము పుట్టు క్రైస్తవులము, బైబిల్ గూర్చి మాకు అంతా తెలుసు. ప్రత్యేకముగా నేర్చుకొనేది ఏమి లేదు."

4. "మేము చిన్నప్పటినుండి గుడి కెళ్తాము. మా ఆత్మీయ తండ్రి పాస్టర్ గారు ఏది చెబితే అదేనమ్ముతాము, మంచైనా, చెడైనా అంతా ఆయనే చూసుకొంటారు. ఆయనను దాటి మేము ఎక్కడికి వెళ్ళము."

దీనిని బట్టి జనులలో ఎక్కువశాతం "తాము పుట్టు క్రైస్తవులమని, యిక తాము నేర్చుకొనేది ఏమీ లేదని ఫిక్సయిపోయారు." అటువంటి అనేకులకొరకు ఈ పాఠము ఆలోచింపదగినదిగా ఉంటుందని మా ఆలోచన.

**పాఠము: 1. ప్రపంచములో మనుష్యులకు పుట్టుకతో సంక్రమించే కొన్నింటిని చూద్దాము.**

1. గ్రుడ్డితనము, కుంటి తనము, చెవుడు, ఏదైనా అవయవము లోపము(అంగవై కల్యము) తో పుట్టుట



## ప్రమాదములో పడిన సువార్త – క్రైస్తవుడేమి చేయుచున్నాడు?

– కె.భాస్కరరావు, (సగ్గూరు) 9294052351

ప్రియ పాఠకులకు క్రీస్తుయేసు నామములో వందనములు. గత సంచికలో మనము క్రీస్తు సువార్తకు సంబంధించిన సంగతులు కొన్ని చదివాము. మరల కొన్ని సంగతులు చదువుదాము.

**వాక్యభాగము:** 2 తిమోతి 4:1–8; అపో. 20:29, 30

**పాఠ్యోద్దేశము:** ప్రతి క్రైస్తవుడు కళ్ళు తెరచి సువార్తకు జరుగుచున్న అన్యాయమును గుర్తించి, సువార్త పక్షముగా పోరాడవలెనని గుర్తుచేయుట.

**ఉపోద్ఘాతము:** మొదటి శతాబ్దములో సంఘము సువార్త కొరకు ప్రమాదములో పడి, శ్రమలు అనుభవించిన చరిత్ర మనకు కనబడుతున్నది. శతాబ్దాలు దాటివచ్చిన తరువాత యిప్పుడు సువార్తే ప్రమాదములో పడినదా అన్నట్లు పరిస్థితులు ఉన్నాయి. ప్రభువు సంఘములున్నాయి. సువార్తికులున్నారు, కానీ పనిచేయ వలసిన రీతిలో ఎందరు పనిచేస్తున్నారు. పనిచేయవలసిన సువార్త కొరకు పనిచేయకుండ, పని చేయనవుసరంలేని వాటికొరకు పనిచేస్తు లోకములో బ్రతికిపోతున్నాము అని అనుకుంటున్నారు తప్ప నిత్యత్వములో బ్రతుకుటకు పనిచేయాలనే సంగతులు అనేకులు మర్చిపోయారు.

**చర్చనీయాంశము:**

**1. సువార్త అనగా:** ప్రజలను పాపములనుండి విడిపించునది
(మార్కు 16:15, 16; 1 కొరింథీ. 15:1–5)

**2. సువార్త ఎందుకు?:** సువార్త ద్వారా విమోచింపబడిన ప్రజలే నిత్యత్వము వైపునకు అడుగులు వేయగలరు. అందుకు సువార్త అనే మంచివార్త అవసరము. అలాగే జనులు హితబోధను సహించక మతము మత్తులో ఉన్నారు కాబట్టి దానినుండి విడిపించబడుటకు సువార్త అవసరం (2 తిమోతి 4:3–4)

**3. ఎవరిద్వారా సువార్త ప్రకటింపవలెను?:** సంఘమునందున్న క్రైస్తవులు, సంఘముద్వారా, సంఘ ప్రోత్సాహముతో సువార్త ప్రకటించవలెను. ఎందుకంటే మొదటి శతాబ్దములో ఈ విధముగానే సంఘము ద్వారా సువార్త ప్రకటనా కార్యక్రమము కొనసాగినది. (అపోస్తలుల కార్యములు)

**4. ఎవరు సువార్త ప్రకటింపవలెను?:** సంఘములో నుండి క్రైస్తవులైన పురుషులు సువార్త ప్రకటనకు పంపబడ్డారు. నేడు కూడా అలాగే సువార్తకు పంపబడవలెను. స్త్రీలు ఎక్కడా ఎప్పుడునూ సువార్తకు పంపబడలేదు.

**5. ఎప్పుడు సువార్తను ప్రకటింపవలెను?:** 2 తిమోతి 4:2 "వాక్యమును ప్రకటించుము; సమయమందును అసమయమందును ప్రయాసపడుము; సంపూర్ణమైన దీర్ఘశాంతముతో ఉపదేశించుచు ఖండించుము గద్దించుము బుద్ధిచెప్పుము."

**7. సువార్త ప్రమాదములో పడినదా, లేక మనము ప్రమాదములో పడిపోతున్నామా?:** వాస్తవమునకు సువార్త ప్రమాదములో పడలేదుగాని, దానిని కలిపి చెరుపుట వలన ప్రజలు ప్రమాదములో పడిపోతున్నారు. ఎందుకంటే ముందే హెచ్చరికలు జారీచేయబడినవి:

*అపో. 20:29, 30 "నేను వెళ్ళిపోయిన తరువాత క్రూరమైన తోడేళ్ళు మీలో ప్రవేశించునని నాకు తెలియును, వారు మందను కనికరింపరు. మరియు శిష్యులను తమ వెంట ఈడ్చుకొని పోవలెనని వంకర మాటలు పలుకు మనుష్యులు మీలోనే బయలుదేరుదురు."*

**6. ఎప్పుడు ఆరాధించవలెను?:** ఎప్పుడుపడితే అప్పుడు ఆరాధన సాధ్యపడదు, దానికి కొన్ని లెక్కలున్నాయి. నీవు ఎప్పుడైనా ప్రార్థన చేయవచ్చును, ఎప్పుడైనా పాటలు పాడవచ్చును, ఎప్పుడైనా వాక్యము చెప్పవచ్చును. అయితే యివన్నీ ఆరాధన క్రిందకు రావు. కేవలము ఆదివారము సంఘము కూడివచ్చిన తరువాత ఒక పద్ధతి ప్రకారము చేసేదే ఆరాధనగా పరిగణించబడును.
అది ప్రతి ఆదివారము. (హెబ్రీ. 10:24-25)

**7. ఆరాధనలో చేయవలసినవి ఏమిటి?:** పాత నిబంధనలో పాపక్షమాణ కొరకు బలులు అర్పించబడినవి, క్రొత్త నిబంధనలో మానవాళి కొరకు యేసు ఒకేసారి బలిగా అర్పించబడినాడు. కాబట్టి క్రీస్తు ద్వారా విమోచింపబడినవారు సంఘముతో కలిసి ఆత్మ సంబంధమైన బలులు అర్పించవలెను. చిన్న పిల్లలు క్రీస్తు రక్తముద్వారా కడుగబడవలసిన అవసరంలేదు గాబట్టి వారు ఆత్మ సంబంధమైన బలులు అర్పించ వలసిన అవసరంలేదు. ఆత్మసంబంధమైన బలులు అనగా ఆరాధనలో మనము చేయునవి ఆత్మ సంబంధమైన బలులే. వాటిని చదువుము.

**1. సహవాసముగా కూడి వచ్చుట:** సంఘము సహవాసముగా కూడిరాకుండ చేయునది ఆరాధన కాదు, కాబట్టి మొదట సంఘము ఆరాధనకు సహవాసముగా కూడి రావలెను (అపో. 2:42). ఎన్ని పనులు ఉన్న వాటిని ప్రక్కన పెట్టి సంఘముతో కూడిరావడం ఒక బలిగా భావించవచ్చును. అనగా నిన్ను నీవు ఆయనకు సమర్పించుకొనినావు కావున సంఘముతో కలసి ఆరాధించుటకు వస్తున్నావు.

**2. ప్రార్థన:** యోహాను 16:23. తండ్రియైన దేవునికి యేసుక్రీస్తు ద్వారా చేయవలెను.

**3. స్తుతిగానము:** పాటలు, కీర్తనలద్వారా తండ్రిని ఘనపరచుట, మరియు పాప విమోచనకు కారకుడైన యేసుక్రీస్తును కీర్తించుట ఒక బలి (ప్రకటన 4:13). పిల్లలను సంఘము యెదుట నిలువబెట్టి పాటలు పాడించకూడదు గాని పాటలు నడిపించువారితో, పిల్లలు, స్త్రీలు, పురుషులు అందరు కలిసి పాడవచ్చును.

**4. వాక్యము:** పఠనము, ఉపదేశము పురుషుల ద్వారా జరిగింపబడవలెను.
నెహెమ్యా 8:7; అపో. 2:42; 1 కొరింథీ. 14:1-3; 2 యోహాను 9.

**5. ప్రభువు రాత్రి భోజనము:** మత్తయి 26: 26-30. యిది ప్రభువు రాత్రి ప్రవేశపెట్టాడు గాబట్టి ప్రభువు రాత్రి భోజనము అన్నారు. అంతేగాని కేవలము రాత్రి మాత్రమే దీనిలో పాల్గొనవలెను అనునది కాదు. ఆదివారము సంఘము ఏ సమయములో కూడివచ్చినను అప్పుడు దీనిని ఆచరించవలెను. యిది రాజులైన యాజక సమూహము రారాజైన యేసుతో కూడ కలిసి చేయుచు ఆయనను జ్ఞాపకము చేసికొనునది. కాబట్టి దీనిని రాజుల యొక్క భోజనము అనవచ్చును. దీనిని కొందరు సువార్తికులు చిన్నపిల్లలతో పంచిపెట్టిస్తుంటారు. అలా చేయుట మంచిదికాదు.

**6. కానుకలు:** 1 కొరింథీ. 16:1, 2. పరిశుద్ధుల అవసరతల కొరకు, సంఘ క్షేమాభివృద్ధి కొరకైన కార్యక్రమములు చేయుటకు, ప్రతివ్యక్తి వర్ధిల్లిన్నకొలది యివ్వవలెను. దానిని సంఘమునందు నిల్వ చేయుట, జమా ఖర్చులు తెలియజేయుట సంఘ బాధ్యతయైయున్నది.

**8. ఏది ఆరాధనకాదు?:** ప్రభువు రాత్రి భోజనము ప్రతి ఆదివారము ఆరాధనలో లేకపోతే అది యథార్థమైన ఆరాధన కాదు. ప్రభు భోజనము ఆరాధనకు హాజరుకానివారికి యింటికి తీసికొనివెళ్ళి యిచ్చుట ఆరాధన కాదు. ఆరాధనలో వాయిద్యములున్న యెడల అది ఆరాధన కాదు. స్త్రీలు ప్రసంగించుట, ప్రార్థించుట చేస్తుంటే అది కూడా ఆరాధనకాదు.

**ముగింపు:** పరమందున్న తండ్రి కోరిన రీతిలో ఆయనను ఆరాధించి మేలు పొందగలవని కోరుచున్నాను.

==============================================



యిలా శరీరమునకు సంబధించిన లోపాలు మనిషికి పుట్టుకతో వస్తాయి. అలా పుట్టుట దేవుని మహిమ కొరకని ఒకానొక సందర్భములో యేసు చెప్పాడు (యోహాను 9:3). దేవుని సంకల్పములో గ్రంథము సంపూర్తిచేయబడిన తరువాత యిలాంటి పుట్టుకలు జన్యులోపాల వలన జరుగుచున్నవి మాత్రమే. వారలా ఎందుకు పుడుతున్నారనే పూర్తి వివరాలు మీకు చెప్పడం నా ఉద్దేశం కాదుగాని, పుట్టుకతో శరీరానికి సంబంధించిన లోపాలు కలిగిన వారున్నారు అని మనకు తెలిసిన సంగతి చెప్పాను.

2. పుట్టుకతో కొంతమందికి ఆస్తి, ధనము లాంటి ఆర్థిక వనరులు సంక్రమించేవారుంటారు. అది క్రైస్తవులలో కావచ్చును, అన్యులలో కావచ్చును. అన్యులకు దేవుని గూర్చి సరిగా తెలియదు గాబట్టి వారు తమ తరువాత తరమువారు జీవించుటకు కూడా కొంతమంది న్యాయబద్ధముగాను, కొంతమంది అన్యాయముగాను సంపాదించి తమ పిల్లలకొరకు విడచి వెళ్తుంటారు. అలాగే దేవుని సంకల్పము సరిగా తెలియని క్రైస్తవులలో కూడా కొందరు తమ తరువాత తమ పిల్లలకొరకు ఆస్తి సంపాదించి యిచ్చి వెళ్తుంటారు. ఏది ఏమైనా తమ తరువాత పిల్లలకు ఏమి యిచ్చివెళ్లాలి అనేసంగతి చాలామందికి యిప్పుడు చెప్పినా అర్థంగాదు. వారిని ప్రక్కన పెడదాం.

అలాగే కొన్ని రకాల జబ్బులు పుట్టుకతో సంక్రమిస్తాయి. కొన్ని వంశపారంపర్యముగా రావచ్చు కొన్ని వేరే కారణాలవలన రావచ్చును.

**2. పుట్టుకతో సంక్రమించనివి కొన్ని ఉంటాయి. వాటిని మనుష్యుడు సంపాదించుకొనవలెను:**

**1. విద్యాభ్యాసము పుట్టుకతో రాదు:** జన్మించిన తరువాత తల్లి ఒడిన నేర్చుకొంటారు, కొంచెం పెరిగిన తరువాత విద్యాలయాలకు వెళ్ళి విద్య నభ్యసించి ఎంతో కొంత లోక జ్ఞానం **సంపాదిస్తుంటారు**.

**2. ఉద్యోగాలు పుట్టుకతో రావు:** తాను జీవించుటకు ఎన్నుకొనే మార్గమును బట్టి ఒకడు తగిన అర్హత సంపాదించి ఏదైనా ఉద్యోగమును **సంపాదించుకొంటాడు,** ఉచితంగా, పుట్టుకతో రాదుగదా!

**3. మంచిచెడుల జ్ఞాన వివేకములు పుట్టుకతో రావు:** వయస్సు పెరుగుతున్న కొలది మంచి చెడులను ఎరిగే జ్ఞానం వస్తుంది. తద్వారా నరులు మంచిచెడులను ఎరుగుతుంటారు.“దేవుడు నరులను యథార్థవంతులనుగా పుట్టించెను గాని వారు వివిధమైన తంత్రములు కల్పించుకొనియున్నారు” కాబట్టి కొందరు మంచిని **సంపాదించుకుంటారు**, కొందరు చెడును **సంపాదించుకుంటారు.**

**4. దేవునియందు భయభక్తులు పుట్టుకతో రావు:** వయస్సు వస్తుండగా తమ తలిదండ్రులు ఏ భక్తిలో ఉంటారో అదే భక్తి సంగతులు తమ పిల్లలకు నేర్పుతుంటారు. ఉదా: నాస్తికులైతే తమ పిల్లలకు దేవుడు లేడను సంగతులు చెప్తుంటారు, విగ్రహారాధకులైతే, తమ పిల్లలకు బాల్యమునుండి వాటికి నమస్కారం చేయించడం లాంటి సంగతులు నేర్పిస్తుంటారు. క్రైస్తవులైన వారు నిజదేవుని గూర్చి చెప్తుంటారు. అయితే, వయస్సు వచ్చిన తరువాత వారి మతములు అంగీకారముగా లేకపోయినట్లయితే వాస్తవమును తెలిసికొని, దానిలో జీవిస్తారు, తెలిసికొనలేనివారు అలానే తమ జీవితాలను చాలిస్తుంటారు. కాబట్టి నిజ దేవునియందు భయభక్తులను **సంపాదించుకొన్నవారు** ధన్యులు. (కీర్తన 128:1)

**5. తలిదండ్రులు క్రైస్తవులైతే వారి క్రైస్తవ్యము పిల్లలకు రాదు.** క్రైస్తవ్యమనేది పుట్టుకతో వచ్చేదికాదు. నాకు తెలిసి చాలామంది క్రైస్తవులైన తలిదండ్రుల పిల్లలు క్రైస్తవులుగా జీవించేవారు లేరు. ఎందుకంటే క్రైస్తవ్యము వంశపారంపర్యముగా వచ్చేదికాదు. దానిని గూర్చిన సంగతులు తెలిసికొని దానిని **సంపాదించు కొంటే** అది వస్తుంది.

**6. పుట్టుకతో క్రైస్తవులు ఉన్నయెడల సువార్త ప్రకటనతో పనిలేదు** గాబట్టి పుట్టుకతో క్రైస్తవులు ఎవరు

ప్రపంచములోనే లేరు. నీవేదో నీకున్న కొద్దిపాటి జ్ఞానముతో మేము పుట్టుకతో క్రైస్తవులమని భ్రమిస్తు తృప్తి పడుతుంటే, చరిత్రలో అటువంటివారికంటే వెర్రివాళ్ళు మరొకరు ఉండరు. ఎందుకంటే అటువంటి ఆలోచనతో అనేకులు తమ ఆత్మలను నరకములోకి వెళ్ళేటట్లు చేసికొంటున్నారు. కాబట్టి కళ్ళు తెరువు. నీవు క్రైస్తవుడవుడగుట కొరకు ఏమి చేయావలెనో అది చేసి నీ ఆత్మను కాపాడుకోవాలి అంతెకాని, మేము పుట్టు క్రైస్తవులమని తృప్తి పడుతు నరకమునకు వెళ్ళుట మంచిదికాదు. మన ఆత్మలన్నీ దేవుని దగ్గరనుండి వచ్చినవి, మరల తిరిగి దేవుని దగ్గరకు వెళ్ళుటకు దేవుడు ఏర్పరచిన మార్గము తెలిసికొని దానిలో జీవించటమే క్రైస్తవ్యము. అది తెలియకుండ క్రైస్తవులము అనే బ్రమలో ఉండటం ఆత్మకు మంచిది కాదు.

**3. క్రైస్తవ్యమును నీవు సంపాదించుకొనుటకు క్రైస్తవ్యమును గూర్చి కొన్ని సంగతులు:**

**1. క్రైస్తవ్యము ఒక మతము కాదు:** ప్రపంచములో చాలా మతములు ఉన్నవి, కానీ మార్గము మాత్రము ఒక్కటే ఉన్నది. లోకములో ఉన్న కొన్ని మతములు జైన, భౌద్ధ, హిందూ, ముస్లిం, క్రైస్తవ మతము...యిలా ఉన్న వన్నీ మతము పరిధిలోనికి వస్తాయి. వీటన్నిటిని అలా వుంచి చాలామంది క్రైస్తవులని పిలువబడుచున్న వారు తమ చుట్టు ఉన్న క్రైస్తవశాఖలను చూచి ఏదోఒక శాఖలో ఉండి క్రైస్తవులమనుకొనేవారు చాలామంది ఉన్నారు. వాటిలో ఉన్న విభేధాలను చూచి నిందించేవారున్నారు, క్రైస్తవ్యమంటే విసిగిపోయామనేవారు కలరు. వారందరికి తెలియవలసిన సంగతి ఏమంటే, అవి దేవునికి చెందినవి కావు అని తెలియాలి. కేవలము అపోస్తులుల కార్యములలోని ప్రజలు ఉన్న మార్గమే క్రైస్తవ్యము నకు చెందినది. మొదటదానిని గూర్చి తెలిసికొనవలెను, అది ఆర్.సి. యమ్ కాదు, సి.యస్.ఐ కాదు, పెంతెకొస్తు మతము కాదు, అది బైబిల్ మిషన్ కాదు, నీ చుట్టు, ఏదైనా పట్టణపు పేరునో, స్థలముల పేరునో ధరించియుండి, క్రీస్తును గూర్చి చెప్పుచున్న ఏ మతశాఖ కూడా క్రీస్తునకు సంబంధించినది కాదు అని మొదట ఎరుగవలెను.

**2. మార్గము నిన్ను నిత్య జీవమునకు నడిపించును– మతము నిన్ను నరకమునకు త్రోసివేయును** యోహాను 14:6; హెబ్రీ. 10:19–25; ఎఫెసీ. 1:20, 21. పరమునకు యేసు తన శరీరమను తెరద్వారా ఏర్పరచిన మార్గము క్రీస్తు సంఘము, సమస్తము ఆయన పాదములక్రింద ఉంచి, సమస్తముపైని క్రీస్తును సంఘమునకు శిరస్సుగా నియమించెను. మార్గము లేక సంఘము కేవలము క్రీస్తు పేరును మాత్రమే ధరించును. దానిలో ప్రవేసించుటకు **ఒకడు సువార్తను వినాలి, దానిని విశ్వసించాలి, మారు మనస్సు పొందాలి, యేసుక్రీస్తును ప్రభువుగా ఒప్పుకొనవలెను మరియు పాపక్షమాపణ కొరకు బాప్తిస్మము పొంది, బాప్తిస్మములో తిరిగి జన్మించవలెను.** అప్పుడు ప్రభువే అతనిని తన సంఘములో చేర్చుకొంటాడు. అతడు ప్రభువు సంఘములో తండ్రియైన దేవుని, క్రీస్తుతో మరియు తోటి పరిశుద్ధులతో కలసి **ఆరాధించవలెను.** దానిని గూర్చి నీకు ముందే తెలిసియుంటే అది క్రీస్తు సంఘమా అని నీవు ఎగతాళిగా మాటలాడవచ్చును. కానీ దానిలోని ప్రజలే క్రైస్తవులు, దానిలో ఉంటెనే పరలోకము చేరుకొనుటకు అవకాశము ఉన్నది. దానిలో దేవుని సంకల్పము తెలియక పిచ్చి పనులు చేసేవారు కొందరుండవచ్చును, ప్రత్యేకముగా వారిని నీవు చూడవలసిన అవసరం లేదు. వారిని గూర్చి దేవుడు నిన్ను లెక్క అడుగడు. కాబట్టి సంగతులు జ్ఞానయుక్తముగా తెలిసికొని, నీకు దగ్గరలోని క్రీస్తు సంఘములో జీవితమును కొనసాగించు. అప్పుడు నీవు క్రైస్తవుడవు కాగలవు, లేనియెడల నీవు ఎప్పటికీ క్రైస్తవుడవు కాలేవు. మారండి, మారితే పోయేదేమిలేదు, సత్యములో జీవిస్తావు, నిత్యజీవము నొందుతావు. ====



## ప్రపంచములో ఆశీర్వదింపబడిన ప్రజల కొరకైన ఒకేఒక ఆరాధన

**– సిహెచ్. శ్రీను బాబు (గన్నవరము) 9032056687**

ప్రియ పాఠకులకు క్రీస్తు యేసు నామములో వందనములు. గత సంచికలో మనము క్రీస్తు సువార్త – ప్రపంచమునకు రక్షణవార్త అను అంశము ద్వారా దేవుని ప్రజలుగా మరియు ఆశీర్వదింపబడిన ప్రజలుగా జీవించగోరినవారు పరమందున్న దేవుడు ప్రపంచమునకు యిచ్చిన క్రీస్తు యేసు యొక్క రక్షణ సువార్త ద్వారానే రక్షణ మరియు పాపక్షమాపణ పొందవలెనని చదివినాము.

ఈ సంచికలో రక్షణపొందిన ప్రజలు తమ దేవునిని ఆరాధించుటకు యివ్వబడిన ఏకైక, ఒకేఒక ఆరాధన క్రమమును పరిశీలించుదము.

**వాక్యభాగము:** యోహాను 4:23, 24

**పాఠ్యోద్దేశము:** దేవుని పిల్లలుగా జీవించగోరినవారికి దేవుడు తన్ను ఆరాధించువారికొరకు ఒకే ఒక ఆరాధన పద్ధతి యిచ్చినాడని చూపుట. దాని ద్వారానే దేవుని సమీపించగలరని తెలుపుట.

**ఉపోద్ఘాతము:** ఆదినుండి మనుష్యులు దేవుని గూర్చి తాము తెలిసికొన్న దానిని బట్టి తమదైన రీతిలో దేవుని ఆరాధించే ప్రజలుగానే ఉన్నారు. అన్ని మతములలోని ప్రజలు తాము దేవుడని ఎవరిని అనుకొంటున్నారో, వారిని పూజించుట, బలులు అర్పించుట, యిలా వారికి తోచిన రీతిలో సేవిస్తు తృప్తి పడుచున్నారు. అయితే బైబిల్ నిజ దేవుని గూర్చి తెలియజేయుచు ఆయనను ఆరాధించిన ప్రజలు ఆయననెలా ఆరాధించారో తెలియజేసినది. ప్రత్యేకముగా క్రీస్తు యేసు మానవ పాపముల కొరకు బలిగా సమర్పించబడిన తరువాత ఆయన ద్వారా దేవుని ఆరాధించే ప్రజలకొరకు, భూమి నిలచి యున్నంతవరకు ఒకేఒక్క ఆరాధన పద్ధతిని బైబిలు తెలియజేసినది. దానిని చదువుట ద్వారా, అలా చేయుట ద్వారా మిగిలిన పద్ధతులన్నీ దేవునికి సంబంధించినవి కావని మనము గ్రహించవచ్చును.

**చర్చనీయాంశము:**

**1. ఆరాధన అనగా:** మ్రొక్కుట, పూజించుట లాంటివి సామాన్యమైన పదాలు. వాస్తవమునకు సంఘము కూడివచ్చి విధేయతతో ఆయనను మహిమపరచుట, గౌరవించుట, కీర్తించుట అని చెప్పవచ్చును.

**2. ఆరాధనా మూర్తి ఎవరు?:** యెహోవా దేవుడు. యేసుక్రీస్తు కూడా ఆయననే ఆరాధించెను. క్రైస్తవులుగా జీవించగోరినవారు కూడా యెహోవానే ఆరాధించవలెను, ఆయన మనకు తండ్రి. తండ్రిని ఆరాధించ వలెను, కుమారుడైన యేసుక్రీస్తును కాదు.

**3. ఎవరిద్వారా ఆరాధన చేయవలెను?:** యేసుక్రీస్తు ద్వారా ఆరాధన చేయవలెను. అనగా యేసుక్రీస్తు కూడా మన సమాజము మధ్య ఉంటున్నాడు. (హెబ్రీ. 2:11, 12). ఆయన మధ్యవర్తి.

**4. ఎవరు ఆరాధించవలెను?:** క్రీస్తు యేసు ప్రతిష్ఠించిన మార్గములో ఉన్నవారు మాత్రమే ఆరాధనకు అర్హులు. ఆయన మార్గములో లేని అన్య మతములకు చెందినవారు ఆరాధించినను దానిని ఆయన స్వీకరించడు. ఎందుకంటే అది ఆయన చెప్పిన రీతిలో ఉండదు గనుక.

**5. ఎందుకు ఆరాదించవలెను?:** ఒక కుమారుడు తన తండ్రిని ఎందుకు గౌరవిస్తాడంటే ఆయన వానిని కన్నాడు, పోషిస్తున్నాడు, పెంచుతున్నాడు, భాధ్యతగలిగిన పౌరుడుగా ఎదుగుటకు సహాయం చేస్తున్నాడు. కాబట్టి అట్టి తండ్రిని కుమారుడు ఘనపరచవలెను. అలాగే పరమందున్న దేవుడు మనలను క్రీస్తు సువార్త ద్వారా కని, మనము ఉండుటకు ఒక మార్గమును, సంఘమును ఏర్పరచి, దానిలో మనలను ఉంచి, మనము భాధ్యతగలిగిన కుమారులుగా ఎదుగుటకు ఆయన సహాయము చేస్తున్నాడు, కాబట్టి క్రైస్తవులు జీవితకాలమంతయు ఆయనను ఆరాధించుచుండవలెను.

ప్రస్తుతం చాలామంది సంఘమును పనిచేయనివ్వకుండ, ఒక వ్యక్తి పనిచేయుట ద్వారా తాను ఏదైతే సాధించవలెనని పనిచేస్తున్నాడో అది సాధించుచున్నాడు. ఉదా: ధనము సంపాదించాలనే ఆలోచన కలిగిన వ్యక్తి ధనమును సంపాదించుచున్నాడు. ప్రభువు పని కొరకు సువార్తికులకు సహాయం చేయాలనే ఆలోచనతో కావచ్చును, ప్రభువు పని కొరకు బిల్డింగులు కట్టాలనే ఆలోచనతో కావచ్చును, ప్రభువు సంఘములోని అనాథలను ఆదరించాలనే ఆలోచనతో కావచ్చును, ఎలాగైనా తనకంటు ఒక గుర్తింపు, ఒక హోదా సంపాదించడానికి చాలామంది ప్రయాసపడుతుంటారు, అది వారు సాధిస్తుంటారు. ప్రభువు సంఘములో కూడా ధనము సంపాధించుటకు ప్రయాపడు వారుంటారు అనుటకు ఇది ఒక ఉదాహరణ.

ప్రభువు సంఘజనులు అనగా క్రైస్తవులు ధనము సంపాదించుకొనకూడదా? న్యాయము గానైనా సంపాదించుకొన వచ్చునుగాదా? యిందులో తప్పు ఏమున్నది?
యేసుచెప్పాడు భూమిమీద మీ కొరకు ధనము సంపాదించుకొనవద్దు. అంతే ఆయన మాట వినాలి.

**నేను కొన్ని అభిప్రాయాలు చెప్తా చూడండి: (సువార్తికుని గూర్చి):**

**నివాసం గూర్చి:** సంఘములో అందరికి నివాసగృహాలు పూరిళ్ళుఉంటే నీకుకూడా అదే ఉండాలి. సంఘములో ఎక్కువమందికి బిల్డింగులు ఉన్నయెడల ఒకవేళ నీకు సామర్ధ్యం ఉంటే కట్టుకో, లేకపోతే సంఘము కట్టిస్తే మంచిదే.

**వాహనములను గూర్చి:** సంఘములో ఎక్కువమందికి ఏదైనా బైక్‌లు, కార్లు ఉన్నయెడల నీకు సామర్ధ్యం ఉంటే కొనుక్కో. ఎవరికీ కనీసం బైక్ లేదనుకో, నీకు బైక్ కొనాలనే సామర్ధ్యం ఉన్నయెడల కొనవచ్చును లేక సంఘము నీ కొరకు బైక్‌గానీ, యింకేదైనా కొనిస్తే మంచిదే. ఎందుకంటే బైక్‌లు, కార్లు కొనుక్కుని సువార్తికుడు జల్సాలు చేయడానికికాదు, సంఘముతో సువార్తపనికి వెళ్ళడానికి, అవి అవసరమైతే సంఘమే భాధ్యతతో కొంటుంది.

**వస్త్రములను గూర్చి:** సంఘములో కనీసం కొందరికైనా మంచి వస్త్రములు ధరించగలిగిన సామర్ధ్యం ఉన్నయెడల వస్త్రముల విషయములో వారిని అనుసరించడం మంచిది. ఉదా: కనీసం కొంతమందైనా సూటు, బూటు వేసుకొనే సామర్ధ్యం ఉంటే నీవు తగుమాత్రపు విలువతో కొనుక్కో వచ్చును, గాని ఎవరికీ సూటు బూటు వేసుకొనే సామర్ధ్యం లేకపోతే నీవుకూడా వారిని అనుసరించడము మంచిది.

వీటన్నిటిని చదివి నీవు నాకు మతి భ్రమించినదను కొనవచ్చును, వాస్తవమునకు సంఘము ఈ విధముగా ఆలోచనచేస్తే, సువార్తికుడు ఈ విధముగా సంఘమునకు ప్రాముఖ్యత నిస్తే సంఘము అభివృద్ధి చెందదా? మీరే ఆలోచించండి!!!

దీనినిబట్టి నేడు క్రీస్తు సంఘములలో నున్న చాలామందికి ధనమునుగూర్చిన దేవుని సంకల్పము అర్థంగావలసియున్నదని తెలుస్తుంది. మిగిలిన సంగతులు వాక్యమునుండి ఆలోచన చేయుచు సరిగా జీవితములను దిద్దుకొవాలని మా ప్రార్థన

***అల్ల సుఖములెల్ల నాశించి మనుజుండు/ బహుళ దు:ఖములతో బాధపడును***
***పర సుఖంబునొంది బ్రతుకంగ నేరదు/ విశ్వదాభి రామ వినురవేమ***

*( తరువాత సంచికలో మరికొన్ని )*

==============================



# సంఘము క్షేమాభివృద్ధి - పరిచర్యలు - 3

*The Edification of the church - Services 3* **- యన్. వినోదరావు (ఈదర)**

**యేసు వద్దు అని చెప్పిన వాక్యభాగములను పరిశీలించుట**

**వాక్యభాగములు:** మత్తయి, మార్కు, లూకా, యోహానుల చేత వ్రాయబడిన సువార్తల నుండి.
**పాఠ్యోద్దేశము:** నేటికి సంఘము క్షేమాభివృద్ధి నొందుటకు యేసు వద్దు అని చెప్పిన వాక్యభాగములను పరిశీలించి వెంబడించుట ద్వారా మేలుపొందవచ్చునని చూపుట.
**ఉపోద్ఘాతము:** ప్రతి యింటిలో, ప్రతి సమాజములో, ప్రతి కార్యాలయములలో దానిలో ఉండేవారు చేయవలసినవి, చేయకూడనివి అని రెండు రకముల పనులు ఉంటాయి. చేయవలసినవి చేస్తే అభివృద్ధి, చేయకూడనివి చేస్తే నష్టము వాటిల్లునని హెచ్చరికలు జారీచేయబడతాయి. కాబట్టి ఈ క్రమములో కూడా దైవసంకల్పము ననుసరించి జీవించుటకు, దేవుని పిల్లలుగా ఎదుగుటకు ప్రభువైన యేసు కూడా చేయవలసినవి, చేయకూడనివి తెలియజేశారు. ఈ పాఠములో మనము చేయకూడనివి, లేక వద్దు అని చెప్పినవి పరిశీలించి, ఒకవేళ వాటిని చేయువారు ఎవరైనా ఉంటే మారుమనస్సు పొంది చేయకుండా ఉండుట ద్వారా సంఘము క్షేమాభివృద్ధి నొందునట్లు నడుచుకొనవచ్చును.
చర్చనీయాంశము:

**1. యేసు కొండమీద ప్రసంగములో "వద్దు" అని చెప్పిన సంగతులు:**

1. నీ సహోదరుని మీద కోపపడవద్దు: 5:21-26
2. మోహపు చూపు చూడ వద్దు: 5:27-32
3. ఎంతమాత్రము ఒట్టు పెట్టుకొన వద్దు: 5:33-37
4. దుష్టుని ఎదిరింపక: 5:38-42
5. ధర్మము ఎలా చేయకూడదో చెప్పాడు: 6:1-4
6. ప్రార్థన ఎలా చేయకూడదో చెప్పాడు: 6:5-15
7. ఉపవాసము ఎలా చేయకూడదో చెప్పాడు: 6:16-18
8. భూమిమీద ధనము కూర్చుకొనవద్దు: 6:19-34
9. తీర్పుతీర్చకుడి: 7:1-5
10. పరిశుద్ధమైనది కుక్కలకు పెట్టకుడి: 7:6
11. అబద్ధ ప్రక్తలను గూర్చి జాగ్రత్తపడుట: 7:15-23
12. మత్తయి 23:9 గురువులని, తండ్రియని పిలువవద్దు

యిలాగు ప్రభువైన యేసుచెప్పిన మాటలలో వద్దు అను హెచ్చరికతో జాగ్రత్తలు ఉన్నాయి. యివి ఎవరికి వ్రాయబడినవి? ఎందుకు వ్రాయబడినవి? సంఘము పై సంగతులను పాటిస్తే తప్పక క్షేమాభివృద్ధి చెందుతుందని నాకు తెలుసు, మీకును తెలియును, కానీ లోపమెక్కడ ఉన్నది?

**1. ఎవరికి వ్రాయబడినవి?:** యేసు చెప్పినప్పుడు ఈ మాటలు విన్న శ్రోతలు మత్తయి వ్రాసిన తరువాత వాటిని చదివారో లేదో తెలియదు గాని; సంఘము స్థాపించబడిన చాలా సంవత్సరముల తరువాత సుమారు క్రీ.శ.55-60 ప్రాంతములో మత్తయి యేసు కొండమీద ప్రసంగమును వ్రాశాడు. అనగా సంఘము వీటిని మరల మరల చదివి యేసు బోధలలో జీవించుటకు సంఘము కొరకు యివి వ్రాయబడినవి.

**2. ఎందుకు వ్రాయబడినవి?:** అప్పటినుండి కాలాంతము వరకు ఉండే సంఘము చదువుకొని, జాగ్రత్తలు పాటిస్తు దేవుని పిల్లలుగా జీవించుటకు వ్రాయబడినవి.

కాబట్టి మనము సంఘములో ఉన్నవారమైతే యివి మన ప్రభువు మనకొరకు చెప్పిన జాగ్రత్తలుగా గుర్తించవలెను. అలాకాకుండ వీటిలో ఏదోఒక తప్పు చేస్తున్నవారు మమ్ములను చూచి ఓర్వలేక, అసూయతో వ్రాస్తున్నారు అని తలస్తుంటారు. యివి ఎవరి మీద కోపముతోనో, అసూయ తోనో వ్రాసేవికావు. ప్రభువు చెప్పిన సంగతులను మీరు అపార్థం చేసికొని ప్రభువుకు దూరమై పోతారేమోననే బాధతో మాత్రమే వ్రాస్తున్నాము.

**పైన చెప్పబడినవన్నీ మీకు తెలిసినవే వాటిలో ఒకటి రెండు సంగతులు మీ దృష్టికి తీసుకు వస్తాను.**

**1. మోహపు చూపు చూడవద్దు:** దేవుని సంకల్పములో వివాహము ఎందుకు? అనే సంగతి అర్థమైతే ఖచ్చితముగా ఈ మాటకు అర్థం తెలుస్తుంది. మానవులలో కొన్ని సహజ కోరికలు ఉన్నాయని మనము తరచుగా చెప్పుకుంటాము. వాటిలో ఒకటి లైంగిక వాంఛ. యిది దేవుడు మనుష్యులలో ఎందుకుంచాడో మొదట అర్థంగావాలి. కేవలం నీ కోర్కెలు తీర్చుకోవడానికి, బరితెగించిన వ్యక్తిలా ఉరుకులు పరుగులు పెట్టడానికి యివ్వబడలేదు. కేవలము భూమిమీదకు దేవుని కుమారులను తీసికొనిరావడానికి దేవుడు ఈ కోర్కెను నరులలో ఉంచాడు. వివాహమందు జతచేయబడిన తరువాత బిడ్డలు జన్మించుట కొరకు ఈ కోరిక ఉంచబడినది. బిడ్డలు జన్మించిన తరువాత, క్రైస్తవులకు ఈ కోరిక అంత ప్రాముఖ్యమైనదికాదు.

వృద్ధాప్యములో తోడు ఉండడానికి కాదు నీకు భార్యను లేక భర్తను యిచ్చినది. నీవు క్రైస్తవుడవుగా వృద్ధాప్యమునకు వచ్చేసరికి నిన్ను ఆదరించుటకు సంఘము ఉన్నది. తోడులేదని బాధపడేవారికి క్రైస్తవ్యము అర్థంగాలేదు. దేవుని పిల్లలను ఉత్పత్తిచేయుటకు దేవుడు వివాహవ్యవస్థను ఏర్పాటుచేసినాడు.

నేడు ప్రభువు సంఘములలో మోహపుచూపు చూచు ప్రజలు ఉంటున్నారు. జాగ్రత్త పడవలెను. మోహపుచూపు చూచు ప్రజలున్నంత కాలము సంఘము క్షేమాభివృద్ధి చెందదు.

**2. భూమిమీద ధనము కూర్చుకొనవద్దు:** అప్పుడున్న సంఘము ఈ విషయములో జాగ్రత్త పడినట్లు మనము చూస్తాము. అలాగే యిప్పుడున్న సంఘము కూడా దీనిని గూర్చి జాగ్రత్త పడితెనే మేలు. ప్రభువైన యేసు చెప్పిన ఈ సంగతిని ప్రారంభ సంఘములవారు ఆచరణలో పెట్టినారు.

**1. ప్రభువైన యేసు సూటిగా ఒక మాట చెప్పేవాడు:** "..– ధనవంతుడు పరలోకరాజ్యములో ప్రవేశించుట కంటే సూదిబెజ్జములో ఒంటె దూరుట సులభము..." (మత్తయి 19:23, 24). యిది తిరుగులేని మాట. అలాగైతే ఎవడు రక్షణపొందగలడు? ఒకడు దేవుని సంబంధింగా ఉండగోరితే అది సాధ్యమే. అంటే తమ నేత్రములు పరలోకము వైపునకు చూస్తాయి, తమ అడుగులు పరలోకము వైపు పడతాయి, కాబట్టి ధనమును సంపాదించాలనే ఆలోచన విడచి పెడతారు. ఒకవేళ స్వతహాగా ధనమున్న వారు ప్రభువు పని నిమిత్తము ధారాళముగా ఖర్చుపెడతారు. నేడు అటువంటి క్రైస్తవులు ఏరి? ఎక్కడున్నారు?

నోవహు ధనవంతుడు, అబ్రాహాము ధనవంతుడు, యోబు ధనవంతుడు అని సమర్థించుకొనే మాటలు క్రైస్తవులు చెప్పకూడదు. వారు స్వతహాగా ధనవంతులు, వారు ధనము సంపాదించుటకు ప్రాకులాడినవారు కారు. వారు ధనవంతులని యేసుకు తెలియదా? తెలియును, అయినా చెప్పాడు. అయిననూ పాత నిబంధన సంగతులు వేరు, క్రొత్త నిబంధన సంగతులు వేరు. క్రొత్త నిబంధనలో



అటువంటి ధనవంతులను గూర్చి ఒక్క పేరు కూడా ప్రస్తావించలేదు. సరిగదా అలాంటివారుంటే వారికి హెచ్చరికలు జారీచేయబడ్డాయి.

**2. ప్రారంభ సంఘములవారు ఈ విషయములో జాగ్రత్తలు పాటించినారు:**

అందుకే వారు 1. "విశ్వసించినవారందరు ఏకముగా కూడి తమకు కలిగినదంతయు సమిష్టిగా ఉంచుకొనిరి. ఇదియుగాక వారు తమ చరస్థిరాస్తులను అమ్మి, అందరికిని వారి వారి అక్కర కొలది పంచిపెట్టిరి" అపో. 2:44–45 (అపో.4:32–37 చదువండి).

తరువాత కాలములో అనగా సంఘము చెదరిపోయిన తరువాత (అపో. 8 అధ్యా॥) వేరు వేరు ప్రాంతములలో సువార్త పరిచర్య కొనసాగుచుండగా ఈ విధముగా సమిష్టిగా ఉంచడం అనేది జరిగినట్లు కనబడదు గాని సంఘములో ధనము నిలువ చేసి సంఘము ద్వారా కార్యక్రమాలు జరుగుచున్నట్లు కనబడుతుంది.

**3. పత్రికలలో కూడా క్రైస్తవులకు ధనమును గూర్చి జాగ్రత్తలు తెలుపబడినవి:** అంటే జాగ్రత్తగా దాచుకోమనికాదు, సంపాదించుకోమని కాదు: ధనమును గూర్చిన సంగతులు వ్రాయబడినవి. 1 తిమోతి 6:9–19 వరకు చాలా జాగ్రత్తగా చదవాలి.

1. ధనాపేక్ష మనస్సు కలిగియుండరాదు.
2. సంఘములో స్వతహాగా ధనవంతులుగా ఉన్నవారిని గూర్చి చెప్పబడినది. జాగ్రత్తగా సంపాదించిన దానిని తరువాత తరాలకు, పిల్లల పిల్లకు నిల్వచేయమని చెప్పలేదు. (1 తిమోతి 6:17–19).
3. నేడు మనలో అనేకులవలె, ప్రారంభ సంఘములలో క్రైస్తవ్యము కొరకు బిల్డింగులు కట్టినట్లు, అనాధ పిల్లల, విధవరాండ్ర గృహాలు నిర్మించినట్లు, సెక్యులర్ విద్య కొరకు పాఠశాలలు నిర్మించినట్లు, అలాంటి కార్యక్రమాలేవీ చేసినట్లు మనకు కనిపించదు.
4. దేవుని రాజ్య వ్యాప్తి కొరకు సువార్త పనిలో ధనము ఖర్చుచేసినారు.

**4. నేడు ప్రభువు పనికొరకు ధనము సంపాదిస్తున్నామనువారు, సంఘములో స్వతహాగా ధనమున్నవారు ఖర్చుపెట్టకుండా దాచుకొనువారు యేసు మాటలను వింటున్నారా?**

శతాబ్దాలు దాటి వచ్చిన తరువాత దేవుని సంకల్పము కొరకు పని చేయుచున్న క్రైస్తవులు ధనము విషయములో ఎలా ఉండవలెనో గ్రహిస్తే నిత్య జీవము పొందుటకు అవకాశమున్నది. ఇప్పుడు నా మనస్సులో దేవుని రాజ్య పౌరులమని చెప్పుకొంటు ఆ యా ప్రాంతములలో తమ తమ స్వంత రాజ్యములను ఏర్పాటు చేసికొని, దేవుని రాజ్యములోనుండి తొలగి పోయిన చాలామంది గుర్తొస్తున్నారు.

ఇప్పుడు సంఘము కొరకు బిల్డింగులు కట్టకూడదా? కట్టవచ్చును. న్యాయబద్ధముగా అవసరమైన పరిధిలో పరిశుద్ధుల ధనమును విచ్చలవిడిగా ఖర్చుపెట్టకుండ చేయవలెను. అనాథ ఆశ్రమాలు కట్టుకూడదా? వాటికొరకు ప్రభుత్వమున్నది. అనేక కార్యక్రమాలు చేపడుతున్నారు. విధవరాండ్ర గృహాలు అవసరంలేదా? వారికొరకు ప్రభుత్వ సహాయ కార్యక్రమాలున్నాయి. సంఘములోని విధవరాండ్రను సంఘము చూచుకొంటుంది. సంఘమునకు అప్పగించిన పని ఏమిటంటే, సంఘమునకు యివ్వబడిన ధనము ద్వారా సంఘము సువార్త పని చేయాలి, సువార్తికులకు సహాయం చేయాలి. ఒకవేళ నిజముగా అనాధలుంటే పరామర్శించుట అనగా సహాయము చేయుట జరుగాలి. అంతేగాని అనాధగృహాలు, హాస్టల్స్ నిర్వహించడం సంఘము పని కాదు.